క్లుప్తంగా

కేంద్ర బృందం పర్యటన



ఎంపీడీఓతో సమావేశమైన కేంద్ర బృందం

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కప్రాయపల్లిలో స్వచ్ఛ సర్వేక్షన్ కేంద్ర బృందం సభ్యులు శనివారం పర్యటించారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్ -2025లో అమలు చేస్తున్న పథకాలను పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రాములుతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేక్షన్ కేంద్ర కో–ఆర్డినేటర్ మధుకర్, సభ్యులు జావేద్, వనజా, జిల్లా ఎస్‌బీఎం మురళి, నాగబాబు, ఎంపీడీఓ జె.రాములు, సూపరింటెండెంట్ లోకేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



మట్టి పాత్రలను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్‌రెడ్డి

చౌటుప్పల్ : మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామ్‌రెడ్డి తెలిపారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో స్ట్రీట్ వెండర్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా సమభావన సంఘాల మహిళలు స్వయంగా తయారు చేసిన ఆహార పదార్థాలు, వస్తువులు, సామగ్రి, ఉత్పత్తులు ప్రదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ ఉద్యోగులు, మహిళా సంఘాల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ హిత ప్రసాద కవర్ల విడుదల



ప్రసాద కవర్లను విడుదల చేస్తున్న ఆలయ చైర్మన్ సురేందర్‌రెడ్డి

భువనగిరి : మండలంలోని నమాత్‌పల్లి గ్రామ పరిధిలో గల పూర్ణగిరి శ్రీసుదర్శన లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో ప్రసాదాల కోసం ఉపయోగించే ప్లాస్టిక్ కవర్లకు బదులు పర్యావరణ హితంగా తయారు చేసిన ప్రసాద కవర్లను శనివారం ఆలయ కమిటీ చైర్మన్ రావి సురేందర్‌రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ కవర్లకు బదులు పర్యావరణ హిత కవర్లను వాడాలని నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు పవన్‌కుమార్‌శర్మ, ఆలయ ధర్మకర్తలు సురుపంగ పద్మనరసింహ, జంగయ్యయాదవ్, బత్తిని సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



హెచ్‌ఎం, విద్యార్థినిని సన్మానిస్తున్న పాఠశాల పూర్వ విద్యార్థులు

బొమ్మలరామారం : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని జలాల్‌పూర్ జెడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆలేరు నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం నిర్మల జ్యోతిని శనివారం స్థానికంగా పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు చందన, వైష్ణవిని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత, శ్రీనివాస్, రాజ్‌కుమార్, రాజు, స్వామి, మంజుల, శ్రీశైలం పాల్గొన్నారు.

మురుగుకాల్వకు మరమ్మతులు



నూతనంగా నిర్మించిన డ్రెయినేజీ గోడ

సాక్షి ఎఫెక్ట్..

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీకి ఎదురుగా మెయిన్ రోడ్డు వెంట నిర్మించిన మురుగుకాల్వ ఇటీవల కురిసిన వర్షానికి కూలింది. దీంతో చిన్న వానకే కూలింది అనే శీర్షికన సాక్షి దినపత్రికలో కథనం ప్రచురితమైంది. అందుకు స్పందించిన కాంట్రాక్టర్ రెండు రోజులుగా మరమ్మతుల పనులు చేపట్టారు. కూలిన డ్రెయినేజీ గోడను తొలగించి అదే స్థానంలో తిరిగి నూతన గోడను నిర్మించారు. దీంతో కాలనీ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

అసంపూర్తి పనులతో అవస్థలు

- ప్రమాదాలకు నిలయంగా యాదగిరిగుట్ట–తుర్కపల్లి రహదారి
- పనులు ప్రారంభించి ఐదేళ్లు గడుస్తున్నా పూర్తికాని వైనం
- రెండేళ్లలో 100కు పైగా ప్రమాదాలు.. ఐదుగురి మృత్యువాత
- వన్‌వేలో వాహనాలు ప్రయాణిస్తుండడంతో తరచూ ప్రమాదాలు



వెంకటాపురం వద్ద అసంపూర్తిగా ఉన్న యాదగిరిగుట్ట–తుర్కపల్లి రోడ్డు వెడల్పు పనులు



మల్లాపురం గ్రామం వద్ద అసంపూర్తిగా ఉన్న పనులు

యాదగిరిగుట్ట రూరల్ : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం అభివృద్ధిలో భాగంగా ఆలయానికి నలువైపులా నాలుగు లైన్ల రోడ్లు ఉండాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం పనులను ప్రారంభించింది. దీంట్లో భాగంగా రూ.75 కోట్ల వ్యయంతో యాదగిరిగుట్ట–తుర్కపల్లి ప్రధాన రహదారిని 19కిలోమీటర్ల పొడవునా నాలుగు లేన్లుగా విస్తరించేందుకు 2020లో పనులు చేపట్టింది. కానీ, ఐదేళ్లు గడుస్తున్నా పనులు మాత్రం పూర్తికాలేదు. అసంపూర్తిగా ఉన్న ఈ రహదారిలో యాదాద్రి క్షేత్రానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్డు విస్తరణ ఒకవైపు పూర్తిగా చేసి మరోవైపు సగం వదిలేయడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో కనీస జాగ్రత్తలు కూడా అధికారులు చేపట్టడం లేదు. దీంతో ఈ రహదారిలో ప్రయాణాలు సాగించాలంటే వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్తున్నారు. అసంపూర్తిగా ఉన్న రోడ్డును పూర్తిచేసి ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లలో సూచికబోర్డులు పెట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

గతంలో జరిగిన కొన్ని ప్రమాదాలు..

- ఈ నెల 27న భువనగిరి మండలం నమాత్ గ్రామానికి చెందిన కంబాలపల్లి సాయికిరణ్ అనే వ్యక్తి రాత్రి సమయంలో యాదగిరిగుట్ట నుంచి తుర్కపల్లి వైపు బైక్‌పై వెళ్తుండగా మల్లాపురం గ్రామ శివారులో బైక్ అదుపుతప్పి కిందిపడి అక్కడికక్కడే మృతిచెందాడు.
- రాజాపేట మండల కేంద్రానికి చెందిన మైసయ్య, శంకరయ్య అనే వ్యక్తులు టీవీఎస్ వాహనంపై యాదగిరిగుట్ట నుంచి తుర్కపల్లికి వస్తుండగా వెంకటాపురం గ్రామం వద్ద కారు అతివేగంతో ఢీ కొట్టింది. దీంతో మైసయ్య అక్కడికక్కడే మృతి చెందగా, శంకరయ్య చికిత్సపొందుతూ ఆస్పత్రిలో మరణించాడు.
- తుర్కపల్లి–యాదగిరిగుట్ట రోడ్డు మార్గంలో తుర్కపల్లికి చెందిన తలారి భార్గవ్ అనే ఆరేళ్ల బాబును కారు ఢీ కొట్టడంతో మృతి చెందాడు.
- వాసాలమర్రి గ్రామానికి చెందిన లలిత అనే వృద్ధురాలు తన కొడుకుతో బైక్ మీద యాదగిరిగుట్టకు వెళ్తుండగా బైక్ అదుపుతప్పి పడడడంతో లలిత అక్కడికక్కడే మృతి చెందింది.

సూచిక బోర్డులు కరువు..

యాదగిరిగుట్ట–తుర్కపల్లి ప్రధాన రహదారిలో ప్రమాదం జరిగే స్థలాల్లో రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా ఉన్న ప్రదేశాల్లో అధికారులు కనీసం సూచిక బోర్డులు, ఇండికేటర్లు ఏర్పాటు చేయలేదు. అదేవిధంగా గ్రామాల వద్ద ఎలాంటి ఇండకేటర్లు, రేడియం స్టిక్కర్లను పెట్టలేదు. దీంతో వాహనదారులు అతివేగంతో వస్తూ ప్రమాదాల బారినపడుతున్నారు.

సూచికబోర్డులు ఏర్పాటు చేయాలి



తుర్కపల్లి–యాదగిరిగుట్ట ప్రధాన రహదారిలో సరైన ఇండికేటర్లు, సూచికబోర్డులు లేవు. గ్రామాల వద్ద కనీసం బారికేడ్లు పెట్టలేదు. నేను రోడ్డు అవతల వైపు ఉన్న వ్యవసాయ బావి వద్దకు వెళ్లి పాలు తీసుకొని వస్తుండగా కారు వెనుక నుంచి అతివేగంగా వచ్చి ఢీ కొట్టింది. 80 లీటర్ల పాలు నేలపాలయ్యాయి. నా కాళ్లకు, చేతులకు బలమైన గాయాలై ఆసుపత్రి పాలయ్యాను. అధికారులు స్పందించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

– కర్రె మధు, మల్లాపురం

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నారు



తుర్కపల్లి– యాదగిరిగుట్ట రోడ్డును పూర్తిచేయడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఐదేళ్లుగా నిర్మాణ పనులు జరుగుతున్నా.. పూర్తి కావడం లేదు. అక్కడక్కడా సగం సగం చేసి వదిలేశారు. వాహనాలు కొన్ని చోట్ల ఒకే వైపు నుంచి వెళ్తున్నాయి. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతున్నారు. కొత్త కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించి వేగవంతంగా పూర్తిచేసి ప్రమాదాలను నివారించాలి.

– ఒగ్గు శేఖర్, మల్లాపురం

సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్టలో వాహనదారుడికి హెల్మెట్ పెడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట : సురక్షిత ప్రయాణానికి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. సైదాపురం మాజీ సర్పంచ్ బీర్ల శంకర్, బీర్ల టీమ్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని పోలీసులు, వాహనదారులకు 100 హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చాలా మంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించని కారణంగానే రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్‌నాయుడు, రూరల్ సీఐ శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ బీర్ల శంకర్, కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షుడు బందారపు భిక్షపతి, మంగ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, నాయకులు గుండ్లపల్లి భరత్‌గౌడ్, ఎరుకల హేమేందర్, పెలిమెల్లి శ్రీధర్, దుంబాల వెంకట్‌రెడ్డి, ఈరసరపు యాదగిరి, శిఖ ఉపేందర్, బుగ్గ శ్రీనివాస్, గుండు నర్సింహ, గుడ్ల నరేష్, బుగ్గ ఆంజనేయులు తదితరులున్నారు.

అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు

- ఎమ్మెల్యే మందుల సామేల్



లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు : అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అడ్డగూడూరు గ్రామానికి చెందిన 34మంది, చిన్నపడిశాల గ్రామానికి చెందిన 11 మొత్తం 45మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గానికి మరో 1500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత తనదన్నారు. అనంతరం ధర్మారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీఓ ప్రేమలత, పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మార్కెట్ వైస్‌చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, చిత్తలూరి సోమన్న, ఇటికాల చిరంజీవి, బాలెంల సైదులు, పూజారి నర్సయ్య, కేసారం శ్రీనివాస్‌రెడ్డి, బొమ్మగాని లక్ష్మయ్య, గోవర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జల నారాయణస్వామికి మంగళహారతులు



మంగళహారతులు ఇస్తున్న అర్చకులు

భువనగిరి : పట్టణంలోని స్వర్ణగిరి క్షేత్రంలో గల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం రాత్రి జల నారాయణ స్వామికి ఆలయ అర్చకులు మంగళహారతుల సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో ఉదయం స్వామి వారికి సుప్రభాతసేవ, తోమాల సేవ, సహస్ర నామార్చన సేవ, నిత్యకల్యాణ మహోత్సవం, మధ్యాహ్నం సుమారు 4వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ, సాయంత్రం స్వామి వారికి మాఢవీధుల్లో తిరువీధి ఉత్సవ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి



సమావేశంలో మాట్లాడుతున్న గోద శ్రీరాములు

వలిగొండ : మండలంలోని సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మూసీ ప్రక్షాళన, సాగునీటి కాల్వల అభివృద్ధికి, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, రైతులకు సాగు నీరు అందించే వరకు ప్రభుత్వంతో పోరాడాలని సూచించారు. మండల కేంద్రంలో పార్టీ జిల్లా 4వ మహాసభను నిర్వహించడానికి సభ ఏర్పాట్లను ముమ్మరం చేయాలని కార్యకర్తలు పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలం ఉన్న స్థానాలలో పోటీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, బాలగోని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, కొల్లూరు రాజయ్య, ఎండీ ఇమ్రాన్, మండల కార్యదర్శి సలిగంగి వీరస్వామి, సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, నాయకులు సాళ్వాద్రి రవీందర్, యాదయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి : భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అనంతారం, తాజ్‌పూర్, వడపర్తి, హన్మాపురం, మన్నెవారిపంపు, బస్వాపురం, ముత్తిరెడ్డి గూడెం, గంగసానిపల్లి గ్రామాలలో హెచ్‌ఎండీఏ, ఎస్‌డీఎఫ్, డీఎంఎఫ్ ద్వారా మంజూరైన నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడులేని విధంగా హెచ్‌ఎండీఏ నిధులు నియోజకవర్గానికి తీసుకొచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. త్వరలోనే లబ్ధిదారులకు నూతన రేషన్‌కార్డులను అందజేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తుందని కేటీఆర్ అనడం సిగ్గుచేటన్నారు. ఎన్నో రంగాలకు చెందిన వారి ఫోన్ ట్యాపింగ్ చేసిన ఘనత బీఆర్‌ఎస్ పార్టీకి ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, వెంకటేశం, ఫకీర్ కొండల్‌రెడ్డి, ఆయా గ్రామాల పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

హామీల అమలులో సీఎం రేవంత్‌రెడ్డి విఫలం

- మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్



మాట్లాడుతున్న మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్

ఆలేరు : ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం రేవంత్‌రెడ్డి విఫలమయ్యారని భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం, స్థిరాస్తి వ్యాపారం, ఉద్యోగ రంగం, పరిశ్రమలు ఇలా తెలంగాణ అన్ని రంగాల్లో కుదేలయ్యిందన్నారు. హామీలను తుంగలో తొక్కిన సీఎం రేవంత్‌రెడ్డి తన ఇంటి పేరును ఎనుమలకు బదులు 'ఎగవేతల రెడ్డి'గా మార్చుకోవాలన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడే ఘట్‌కేసర్, రాయగిరి వరకు ఎంఎంటీఎస్‌కు నిధులు కేటాయించినట్లు గుర్తుచేశారు. బీఆర్‌ఎస్ పాలనతో దోచుకోవడానికే సరిపోయిందని విమర్శించారు. ఆయన వెంట జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్‌గౌడ్, నాయకులు చందా మహేందర్‌గుప్త, గంగేష్, శ్రీనివాస్, కృష్ణ, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2024–25 ఎస్సెస్సీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ముగ్గురు విద్యార్థులకు శనివారం బండి దయాకర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ బండి కృష్ణగౌడ్ ప్రతిభా పురస్కారాలతో పాటు నగదు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గురున్నాథం, గ్రామస్తులు పబ్బు యాదయ్య, గరిసె జంగయ్య, చింతల రామకృష్ణ, దీరావత్ వెంకటేశ్, ఉడుతల వాసుదేశ్, ఎర్ర లక్ష్మణ్, ఉపాధ్యాయులు హనుమంతరెడ్డి, వందన, విద్యార్థులు పాల్గొన్నారు.

యూనిటి కళాశాలలో జాబ్‌మేళా

భువనగిరి : మండలంలోని రాయగిరి గ్రామపరిధిలో గల యూనిటి ఫార్మసీ పీజీ కళాశాలలో శనివారం జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాణ్ సంస్థకు సంబంధించిన పాక్ట్‌సెట్, శ్రీఅక్షయ్ హెచ్‌ఆర్ సర్వీసెస్ కంపెనీలకు చెందిన ప్రతినిధులు జాబ్‌మేళాకు హాజరైన విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. అనంతరం ప్రతిభ గల 46మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వివిధ సంస్థల ప్రతినిధులు వీరమూర్తి, నవీన్‌రెడ్డి, జితేందర్, హరి, అప్సర్, భరత్, అనంద్, కళాశాల చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఎంఎస్ సరిత, శ్రీనివాస్, హెచ్‌ఓడీ సురేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నటుడు ఫిష్ వెంకట్‌కు పోచంపల్లితో అనుబంధం



పోచంపల్లిలో నిర్వహించిన రణం -2 షూటింగ్‌లో పాల్గొన్న వెంకట్ (సన్నివేశంలో పాల్గొన్న దివంగత నటుడు శ్రీహరి, దర్శకుడు అమ్మరాజశేఖర్ (ఫైల్)

భూదాన్‌పోచంపల్లి : అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందిన ప్రముఖ విలన్, హాస్య, క్యారెక్టర్ ఆర్టిస్ట్ ఫిష్ వెంకట్‌కు పోచంపల్లితో ఎంతో అనుబంధం ఉంది. 2014లో పోచంపల్లిలో అమ్మరాజశేఖర్ దర్శకత్వంలో ప్రముఖ నటుడు దివంగత శ్రీహరి హీరోగా నటించిన 'రణం–2' చిత్రం షూటింగ్‌లో ఫిష్ వెంకట్ పాల్గొన్నారు. ఈ చిత్రంలో వెంకట్ హీరో శ్రీహరితో కలిసి పోచంపల్లిలోని మాధవరెడ్డి చౌరస్తాలో మూడు రోజుల పాటు నిర్వహించిన షూటింగ్‌లో పాల్గొన్నారు. అదేవిధంగా 2001లో మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌లో సంపత్‌కుమార్ దర్శకత్వంలో 15 రోజుల పాటు నిర్వహించిన 'సురాపానం' సినిమా షూటింగ్‌లో పాల్గొన్నారు. ఫిష్ వెంకట్ అనారోగ్యంతో మృతిచెందడడంతో పోచంపల్లికి చెందిన సినిమా క్యారెక్టర్ ఆర్టిస్టులు వేముల జనార్దన్, గూని వెంకటేశ్, ఎంఏ షరీఫ్, దర్శకులు భోగ ప్రవీణ్‌కుమార్, బడుగు విజయ్‌కుమార్, యదువంశీ శ్రీశైలం, బింగి సత్యనారాయణ, రచ్చ రామకృష్ణ, చేరాల ప్రకాశ్, గుంటి దయానంద్, వనం వెంకటేశం, వేముల సుమన్‌గౌడ్ తమ సంతాపాన్ని తెలిపారు.



ముక్తాపూర్‌లో నిర్వహించిన సురాపానం సినిమా షూటింగ్‌లో ఫిష్ వెంకట్ (ఫైల్)

సంక్షిప్త సమాచారం

నేడు దాశరథి శతజయంతి

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఆదివారం త్రివేణి సాహితీ సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ తెలంగాణ కవి, రచయిత దాశరథి శతజయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సాహితీ సంఘం అధ్యక్షుడు గుంటి దయానంద్ శనివారం తెలిపారు. కార్యక్రమంలో కవులు, కళాకారులు, సాహితీవేత్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

29న సీపీఎం జిల్లా వర్క్‌షాప్

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిగూడెంలో ఈ నెల 29న నిర్వహించనున్న సీపీఎం జిల్లా వర్క్‌షాప్‌ను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గసభ్యుడు బూరుగు కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవనంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్, పాష, రామేశ్వరి, నర్సింహ, సంజీవరెడ్డి, దాసు, అలివేలు పాల్గొన్నారు.

నీటి వృథాను అరికట్టాలని వినతి

చౌటుప్పల్ : పోచంపల్లి మండలం పెద్దగూడెం వద్ద మూసీ కాల్వకు గేట్లు లేకపోవడంతో వృథాగా దిగువకు వెళ్తున్న నీటిని అరికట్టాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం నీటిపారుదల శాఖ అధికారులతో పాటు ఆర్డీఓకు వేర్వేరుగా వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, చీరిక సంజీవరెడ్డి, పొట్ట శ్రీను, ఆకుల ధర్మయ్య, శ్రీశైలం ఉన్నారు.

ప్రమాణ స్వీకారం

భువనగిరి : పట్టణంలో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడిగా పిన్నపురెడ్డి సుమంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చిదురుకంటి సిద్దిరాములు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో క్లబ్ గవర్నర్ సోమవరపు రాంప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ దాస జగదీశ్వర్, కాకతీయ రీజియన్ జాయింట్ సెక్రటరీ గడ్డం జ్ఞాన ప్రకాష్‌రెడ్డి, ఎండీ హనీఫ్‌మెమన్, బుచ్చిరెడ్డి, సద్ది వెంకట్‌రెడ్డి, ఫకీర్ కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగులు, నోటుపుస్తకాలు పంపిణీ

వలిగొండ : మండలంలోని గోకారం, వర్కట్‌పల్లి, సంగెం, నేలపట్ల ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు చెర్క జగన్నాథం మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంతో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటుపుస్తకాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పబ్బు నారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తుర్కపల్లి సురేందర్, నారి రామస్వామి, కవిడే సురేష్, పబ్బు యాదగిరి, మల్లేశం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ఆత్మకూరు(ఎం) : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన రేషన్‌కార్డులను అందజేసిన అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్‌గుప్తా, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

రాజాపేట : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని హెచ్‌ఎం కే.మనోజ్‌కుమార్ అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని రఘునాథపురంలోని సంఘిశెట్టి నర్సయ్య మెమోరియల్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.శివరామకృష్ణ, కె.శ్రీనివాసచారి, కె.సత్యనారాయణ, ఎస్.వెంకటేశ్వర్, డి.జయప్రద, ఎం.సునీత, సుబ్బరాజు, స్వప్న, యాదయ్య, బాలకృష్ణ, మౌనిక, కృష్ణమూర్తి, మనీష, భవానీ, హారిక పాల్గొన్నారు.

వెంచర్లలో స్థలాలను గుర్తించి స్వాధీనం చేసుకోవాలి

చౌటుప్పల్ : మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన వెంచర్లలో సామాజిక అవసరాల నిమిత్తం కేటాయించిన 10శాతం భూమిని తప్పుడు డాక్యుమెంట్లతో అధికారుల సాయంతో దళారులు మాయం చేశారని, ఆ స్థలాలను గుర్తించి స్వాధీనం చేసుకోవాలని బీజేపీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ఊడుగు యాదయ్య ఉన్నారు.

పాఠశాలల్లో బోనాల వేడుకలు



రాజాపేట : వేడుకలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు




బొమ్మలరామారం మాతృశ్రీ పాఠశాలలో..

రాజాపేట : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం బోనాల వేడుకను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆషాఢ, శ్రావణమాసాల్లో జరుపుకునే బోనాల పండుగ ప్రాధాన్యతను విద్యార్థులకు పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, క్విజ్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సంజీవులు, జానయ్య, ప్రభాకర్, లెనిన్, శ్యాంసుందర్, జయంత, అనిత, అరుణ, సునీత, సౌజన్య, రాజేశ్వరి, ఆశ, రాజు తదితరులు పాల్గొన్నారు.

మాతృశ్రీ పాఠశాలలో బోనాల ఉత్సవం

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని మాతృశ్రీ పాఠశాలలో శనివారం బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బోనాలతో ఊరేగింపు, పోతరాజుల విన్యాసాలు చేశారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ గూదే బాల్ నర్సింహ, కరస్పాండెంట్స్ పోలగొని వెంకటేష్‌గౌడ్, మల్లేష్, ప్రిన్సిపాల్ ముమ్మడి శ్రీశైలం, టీచర్‌లు మౌనిక, జమున, కృష్ణవేణి, స్వాతి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

న్యాయశాఖ ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన జిల్లా న్యాయ శాఖ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు

భువనగిరి : జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం జిల్లా కోర్టు ఆవరణలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా నరేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మిర్యాల యాదగిరి, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా బి.అశోక్‌కుమార్, కోశాధికారిగా చంద్రిక, గౌరవ అధ్యక్షుడిగా సీహెచ్ జనార్దన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా వెంకట్‌రెడ్డి వ్యవహరించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని నూతన కార్యవర్గానికి సూచించారు.

పాఠశాలకు స్వాగత తోరణం ఏర్పాటు



స్వాగత తోరణం వద్ద పూర్వ విద్యార్థులు

మోటకొండూర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1984–85 సంవత్సరంలో పదోతరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల ప్రధాన గేటు వద్ద స్వాగత తోరణం ఏర్పాటు చేశారు. శనివారం వారు ఆ తోరణాన్ని ప్రారంభించారు. పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న పూర్వ విద్యార్థులను ఎంఈఓ రఘురాంరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో బొజ్జ వెంకటేష్, గోరంట పూర్ణచందర్, సింగిరెడ్డి తిరుమలరెడ్డి, సాయిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అరుణ, సఫియా ఉన్నారు.